
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
సోమవారం | 30 | మార్చి | 2026 ◆ పేజీలు : 8



# రామప్ప దేవాలయ శిల్ప సంపద అద్భుతం

- హారల్డ్ సిబాచర్. ఆస్ట్రియా



**వెంకటాపూర్ మార్చి 29 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన గాంచిన రామప్ప దేవాలయాన్ని అస్ట్రియా దేశానికి చెందిన(హరల్డ్ సీబా చర్)ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర,శిల్పకళ ప్రాముఖ్యతను గూర్చి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించగా.రామప్ప దేవాలయ చరిత్ర,శిల్పకళ సంపద ఎంతో అద్భుతం అంటూ కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.వారి వెంట టూరిస్ట్ పోలీసులు బద్రు, దశరథం,పురావస్తు, దేవాదాయ,టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.




# పరీక్షల ఒత్తిడిని జయించండి

- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి
- జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా దేవి

**వర్ధన్నపేట మార్చి 29, ప్రజాజ్యోతి :** పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటే విజయం సాధ్యమే అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం వర్ధన్నపేటలోని ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మమేకమై వారి చదువు, పరీక్షల సన్నాహాలు, హాస్టల్ సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన



కల్పిస్తూ క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో చదువుకుంటూ పాఠాలను పునరావృతం చేస్తే

మిగతా 2 లో...

# ఒంపెల్లి చెరువు కాలువ కబ్జా

- సాగునీరు లేక రైతుల ఆందోళన
- ఆయకట్ట కాలువ మాయం చేసి బహుళ అంతస్తుల నిర్మాణం
- కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి
- ఆయా కట్ట రైతులు డిమాండ్



**ఏటూర్ నాగారం మార్చి 29 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఉన్న ఒంపెల్లి చెరువు శిఖం భూములు, ఆయకట్ట రైతులకు సాగునీరు అందించే కాలువ కబ్జాకు గురవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నుంచి కాలువ ద్వారా తమ వ్యవసాయ పొలాలకు చేరాల్సిన నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల మేరకు, వలస గిరిజనేతరులు కాలువను ఆక్రమించి, కొంత భాగాన్ని మాయం చేసి

మిగతా 2 లో...

# విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..!

- వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జీ.సంధ్యారాణి
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రేరణాత్మక తరగతి
- ప్రభుత్వ లక్ష్యం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్





2 లో...

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన

# అమీనాబాద్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతు

**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ల సమస్యపై ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు ఎట్టకేలకు స్పందించారు. లో–టెన్షన్ (ఎల్ టి) వైర్లపై 11KV లైన్లు ఉండటం వల్ల తరచూ షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని దీనివల్ల వోల్టేజ్ పెరిగి ఇళ్లలోని టీవీలు ఫ్రిజ్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై 'ప్రజాజ్యోతి'లో (మార్చి 23న) ప్రచురితమైన కథనం



ప్రజాజ్యోతి ఎఫెక్ట్

మిగతా 2 లో...


ప్రజాజ్యోతి
23 Mar 2026 - Page 9

### ఒక్కసారిగా పెరుగుతున్న విద్యుత్ వోల్టేజీ...బిక్కుబిక్కుమంటున్న అమీనాబాద్

- అధిక వోల్టేజీ విద్యుత్ తో ఇళ్లల్లో కాలిపోతున్న టీవీలు, ఫ్రిజ్లు
- 11KV లైన నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆందోళన.

## పరీక్షల ఒత్తిడిని జయించండి

(మొదటి పేజీ తరువాయి...)

మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, సందేహాలు వచ్చినప్పుడు ఉపాధ్యాయులు, వార్డెన్లను సంప్రదించాలని తెలిపారు. సరైన నిద్ర, పోషకాహారం, వ్యాయామం మానసిక ప్రశాంతతకు ఎంతో ఉపయోగకరమని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీ విద్యాసంస్థలలో విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పరీక్షల భయాన్ని తొలగించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని చెప్పారు. అనంతరం హాస్టల్ స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానంపై సమీక్షించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, హాస్టల్ వార్డెన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్ శాఖ అధికారుల్లో కదలిక తెచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిబ్బంది ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, వైర్ల మధ్య తగిన దూరం ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యను వార్తా కథనం ద్వారా వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి కృషి చేసిన ప్రజాజ్యోతి పత్రికా యాజమాన్యానికి అమీనాబాద్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒంపెల్లి చెరువు కాలువ కబ్జా

(మొదటి పేజీ తరువాయి...)

బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీంతో ఆయకట్ట రైతులకు సాగునీటి సరఫరా పూర్తిగా దెబ్బతిని, వేసిన పంటలు నష్టపోతున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ భూములను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, కాలువను ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారికి సహకరించిన రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని ఆయకట్టు రైతులు, దళిత మరియు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మండలంలో వేర్వేరు దొంగతనాలు

- ఒక బైక్, 15 వేల నగదు, కరెంటు వైర్ లు చోరీ
- సంఘటన స్థలం వద్దనే కేసు నమోదు



**ప్రజాజ్యోతి –మొగుళ్ళపల్లి (మార్చి 29)** మండలంలోని వివిధ గ్రామాల్లో వేర్వేరుగా దొంగలు వరుస దొంగతనాలు చేసి హడావుడి సృష్టించారు. ఎస్సై ఎం సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పర్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి వెంకటేష్ కి సంబందించిన 1,60,000/విలువైన పల్సర్ బైక్ ను తన ఇంటి ముందు షెడ్డులో ఉంచగా ఆదివారం తెల్లవారు జామున 2.00 గంటలకు దొంగలు అపహరించారు.అదే సమయంలో అదే గ్రామానికి చెందిన బోనగిరి శశిరేఖ ఇంటిలో తలుపులు పగులగొట్టి ప్రవేశించి దొంగతనం చేసే ప్రయత్నం చేస్తూ పారిపోయారు. మధ్యాహ్నం ఇప్పలపల్లి గ్రామంలోని గుర్రపు పూలమ్మ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి ఆల్మరా పగలగొట్టి 15,000/నగదును దొంగలించి పరారయ్యారు.మొట్లపల్లి గ్రామంలో రైతులకు సంబందించిన వైర్లను దొంగిలించి దొంగలు పారిపోయారు. బాధితుల పిర్యాదు మేరకు ఎస్సై ఇళ్ళ వద్దకే వెళ్ళి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..!





**సంగెం,మార్చి29(ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని కేజిబివి పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక "ప్రేరణాత్మక తరగతి "నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జీ.సంధ్యారాణి హాజరై విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ కృషి ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,సమాజం పై అవగాహన పెంచుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన వసతులను వినియోగించుకుని,క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు.ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండే ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని,దాని కోసం నిరంతరం శ్రమించాలని వివరించారు.పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా,సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో అవగాహన కల్పించారు.చదువుతో పాటు పెద్దలను గౌరవించడం,సామాజిక బాధ్యత కలిగి ఉండటం వంటి నైతిక విలువల ప్రాముఖ్యతను తెలియజేశారు.విద్యా రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఊతం,స్కాలర్‌షిప్‌లు మరియు మౌలిక సదుపాయాల గురించి వివరించారు.తహసీల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ.. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపడమే ఈ ప్రేరణాత్మక తరగతుల ముఖ్య ఉద్దేశ్యమని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నీలిమ ఉపాధ్యాయ బృందం, ఫ్లోరెన్స్ టి.రమేష్ (మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, )తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపల్లి లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**రఘునాథపల్లి / (ప్రజా జ్యోతి )29** సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అన్న నినాదంతో టిడిపి పార్టీని స్థాపించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామ చంద్రయ్య (చంద్రబాబు )అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని బస్టాండు ప్రాంగణంలో టిడిపి 44వ ఆవిర్భావ వేడుకల్లో భాగం గా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్ర య్య (చంద్రబాబు )విచ్చేసి టిడిపి పార్టీ జెండాను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల మల్లేష్, ఎండి జహంగీర్, ఉమ్మగొని నర్సయ్య, టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, మండల నాయకులు గండి కోట యాదగిరి,మాస శివ శంకర్, తూడి ఉమేష్,శాతర్ల రవి,ఎండి సికిందర్, కాదునూరి మధుసూ దన్,పన్నాల శ్రీనివాస్, ఎన్నింటి మల్లారెడ్డి,పొన్నాల వెంకటరమణ,జేరిపోతుల రవీందర్, మధు,అభిమానులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై పర్యటించిన శ్రీరామ చంద్రమూర్తి



**వరంగల్ సిటీ, మార్చి 29(ప్రజా జ్యోతి ):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని ప్రముఖ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు భక్తి పారవశ్యంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి మహామంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం సదస్యము బ్రాహ్మణ, సభా సత్కారములు మహాదాశీర్వచనము నిర్వహించారు. సాయంత్రం స్వామివారు చిన్న రథంపై గరుడ వాహనంపై ఆలయ ప్రాంగణం మరియు గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగారు. ఈ సందర్భంగా భక్తులు హారతులు ఇస్తూ, భజనలు చేస్తూ, "జై శ్రీరాం" నినాదాలతో ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. కార్యక్రమంలో దేవాలయ స్థలదాతలు వద్దిరాజు శ్యాంసుందరరావు, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు, ఈవో వెంకట్రావు, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి ఆలయ ధర్మకర్తలు ఆవునూరి కుమారస్వామి, వద్దిరాజు శ్రీనివాసరావు, విలాసాగరం శ్రీనువాసు(చిన్న), సోమ అనిల్, బొల్లెపల్లి సరిత, బోలుగొడ్డు అనిల్, పాలకుర్తి సుమన్, వడ్డే శిరీష్, కురుమ కరసేవకులు, వడ్ల, కమ్మరి, మంగళి సేవకులు, శ్రీరామ భజన మండలి సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టియుఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా పోరిక గోవింద్ నాయక్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ములుగులో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటిని ఎన్నుకున్నారు. ములుగు జిల్లా అధ్యక్షుడిగా పోరిక గోవింద్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా చంటి భద్రయ్య, ఉపాధ్యక్షులుగా కుంట ఏడు కొండలు,ముంజాల బిక్షపతి గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది.మిగతా పాత కమిటీ యధావిధిగా కొనసాగునని తెలిపారు.ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఉద్యమాన్ని సరియైన మార్గంలో మరింత ఉధృతం చేస్తూ ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేయాలని సూచించారు.నా నియామకానికి సహకరించిన ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబారావు,ఉమ్మడి జిల్లా మహిళా చైర్మెన్ కందికట్ల జయ, మహిళా నాయకురాళ్ళు సంధ్యారెడ్డి, బత్తుల రాణి,అబ్బ గోపాల్ రెడ్డి, దగ్గు ప్రభాకర్ రావు, మేడుదుల వెంకన్న,చందూ లాల్,సురేష్ ,బోరాల రాజేశ్వర్ రావు,సర్దార్ పాషా, గాదె శ్రీనివాస చారి,పప్పు వెంకట్ రెడ్డి,వాసుదేవమూర్తి, ఉట్ల మోహన్, దేవిరెడ్డి మధు సూధనరెడ్డి ,ఎండి అక్బర్ , మారాటి రవీందర్,చుక్క గట్టయ్య ,జరుపుల రమేష్ , చిగురు దేవేందర్,గుండె సరోజన,వెంకన్న ,ఆనంద్ ,యాకుబ్ పాషా,రేల శ్రీను ,ప్రసాద్ ,కోమురే రమేష్,కంటి తిరుపతి పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్‌లో ప్లాటినం జూబ్లీ వేడుకలు







**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 29, (ప్రజా జ్యోతి):** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ & గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి, ఎన్ పి డి సి ఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాలిటెక్నిక్ విద్యతో ఉన్నత శిఖరాలకు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో కూడా ఈ కళాశాలకు చెందిన ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. బీటెక్ చదివిన వారికంటే పాలిటెక్నిక్ చదివిన వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎక్కువగా ఉండి, త్వరగా ఉపాధి అవకాశాలు లభించి స్థిరపడతారని చెప్పారు. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి మళ్లీ పూర్వ విద్యార్థులందరూ రావాలని ఆకాంక్షించారు. తన కుటుంబానికి కూడా పాలిటెక్నిక్ విద్యతో అనుబంధం ఉందని, తన తండ్రి పాలిటెక్నిక్ చదివి ఉన్నత ఉద్యోగం సాధించారని, ఆ ప్రేరణతోనే తాను కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**స్కిల్ ఉంటే అవకాశాలు అపారం**

ఎన్ పి డి సి ఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యకు గొప్ప ప్రాధాన్యం ఉందన్నారు. డిప్లమా, ఇంజినీరింగ్ మధ్య తేడా లేదని, నైపుణ్యమే విజయానికి మూలమని పేర్కొన్నారు. ఏ ఐ మనుషులను భర్తీ చేయదని, కొత్త సాంకేతికతలను నేర్చుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

**పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేకత**

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈ కళాశాలలో చదవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమ్మేళనం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

**ఉన్నత హోదాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు**

చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ నేడు సాంకేతిక విద్యలో విశిష్ట గుర్తింపు పొందింది. వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తెచ్చారు.బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎచ్సీఎల్, డీఆర్‌డీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**చరిత్ర – అభివృద్ధి పథం**

ఈ కళాశాల ప్రారంభదశలో అజం జాహి మిల్లు ప్రాంగణంలోని ఒక షెడ్డులో 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో ప్రారంభమైంది. 1955 జూలై 10న 16 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం కళాశాలలో 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు, సిబ్బంది సేవలందిస్తున్నారు. 1995–96లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభమై, తరువాత సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి.

**జ్ఞాపకాల సందడి**

20 నుంచి 80 సంవత్సరాల వయస్సు గల పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి అల్లర్లు, గురువులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎన్నేళ్ల తర్వాత స్నేహితులను కలవడం మరపురాని అనుభూతిగా భావించి ఆనందం వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో మళ్లీ కూర్చొని ఉత్సాహంగా గడిపారు. తమ కాలేజ్‌ను "అమ్మ"గా భావిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమం కన్నులపండువగా సాగింది. కార్యక్రమ విజయానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్, సంగీత కళాశాల బృందం, పూర్వ విద్యార్థులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం

### పరకాలలో ఎన్టీఆర్‌కు నివాళులు జెండా ఆవిష్కరణ



**పరకాల, మార్చి 29, (ప్రజా జ్యోతి):** నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పరకాల నియోజకవర్గం వెలమవాడలో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన పాలనలో పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరి నరేష్, చిదురాల రామన్నతో పాటు ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శంకర్, బోయిని రాజశేఖర్, ఉపాధ్యక్షులు బోలోజీ స్వామి, కార్యదర్శి పసునూటి మంజుల, కార్యనిర్వాహక కార్యదర్శి మెహరాజ్ బేగం, మహిళ రాష్ట్ర కోశాధికారి నాయుకులు, గంగాధరి ఆంజనేయులు, బీసీ రాష్ట్ర నాయుకులు మల్లయ్య, పుల్లయ్య, బాలకృష్ణ, సాయిని మొగిలి , పట్టణ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షులుగా అమ్మ రవి ఎన్నిక



**శాయంపేట మార్చి 30 ప్రజా జ్యోతి:** పెద్దకోడెపాక గ్రామంలో ఉన్న కురుమ కులస్తులు అందరూ కలిసి అమ్మ తిరుపతి ఆధ్వర్యంలో కురుమ సంఘం, బీరన్న ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘం అధ్యక్షుడిగా అమ్మ రవి, ఉపాధ్యక్షులు సవ్వాసి రమేష్, జనరల్ సెక్రెటరీగా బుట్టి చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శిగా యార రాజ్ కుమార్, కోశాధికారిగా నంద సుమన్ మరియు బీరన్న ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గా సవ్వాసి బీరయ్య వైస్ ప్రెసిడెంట్ గా అమ్మ సురేష్ సభ్యులుగా కోరే భాస్కర్, బుట్టి బీరయ్య, ముఖ్య సలహాదారుడుగా సవ్వాసి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల ఐక్యత కొరకు ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ కులాన్ని ఐకమత్యంతో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం పెద్ద కురుమ వారిదే బొట్టు మరియు కంకణం కురుమ సంఘం మరియు బీరన్న ఆలయ కమిటీలు అనేవి కుల అభివృద్ధి కార్యక్రమాలను చూసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 5 న బీరన్న పండుగ ను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమ్మ రాజయ్య, అమ్మ భద్రయ్య, బుట్టి కుమార్ స్వామి, బుట్టి రాజయ్య, అమ్మ రవి, అమ్మ మల్లయ్య, అమ్మ శ్రీనివాస్, బుట్టి రవీందర్, బుట్టి సుధాకర్, బుట్టి కొమురయ్య, అమ్మ సాంబయ్య, సవాసి సురేష్, అమ్మ వేణు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటలో ఎన్టిఆర్ విగ్రహావిష్కరణ



**మంగపేట మార్చి 29 ప్రజాజ్యోతి** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో తెదేపా వ్యవస్థాపకులు, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మండలానికి చెందిన ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

- జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



**నర్సంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి )** నర్సంపేట దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీకి చెందిన 44 మంది ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు అత్యాచార లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్నాటి పార్వతమ్మ జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గార్ల ఆదేశాల మేరకు నేడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజెపి పార్టీ అన్ని అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకవైపు మహిళలకు గౌరవం ఇవ్వాలని మాట్లాడుతుంటే దేశంలో మహిళలకు రక్షణ కరువవుతుందన్నారు, మహిళలపైన జరుగుతున్న అరాచకాల మీద మాత్రం పెదవి విప్పని మహిళా మంత్రులు బేటి బచావో, బేటి పడావో, కార్యక్రమం ప్రారంభించినప్పుడు 100 కోట్ల పైన ప్రకటనలకు ఖర్చు చేశారని అన్నారు దేశంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగినప్పుడు, ఆడబిడ్డలపై దాడులు జరుగుతుంటే చూస్తూ నోరు విప్పని బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆర్గనైజర్ సెక్రటరీ కోతి మమత, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, చెన్నారావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, దుగ్గొండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బుర్రి సునీత, సంగెం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురం సాంబలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవినేని జ్యోతి, గద్ద జ్యోతి, కల్పన, నల్ల శాంత, ఎండి హసీనా, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ బుకింగ్ పేరిట సైబర్ మోసాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ అబ్బయ్య
- ఎల్పిజీ బుకింగ్ పేరుతో సైబర్ మోసగాళ్ల హడావిడి
- కేవైసి అప్‌డేట్ పేరిట నకిలీ లింకులు పంపు తున్న దుండగులు.
- ఓటీపీ, పిన్ వివరాలు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలి



తరిగొప్పుల మార్చి 29(ప్రజాజ్యోతి): ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీఐ అబ్బయ్య హెచ్చరించారు. ఇటీవల మోసగాళ్లు గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులుగా నటిస్తూ ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, నకిలీ లింకులు పంపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.కేవైసీ అప్‌డేట్, గ్యాస్ కనెక్షన్ నిలిపివేత, సబ్సిడీ వంటి పేర్లతో లింకులు పంపించి వాటిపై క్లిక్ చేయమని ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. అలాంటి లింకులు ఓపెన్ చేయడం లేదా ఏపీకే ఫైళ్లు డౌన్‌లోడ్ చేయడం వల్ల మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.మోసగాళ్లు అత్యవసరంగా గ్యాస్ అందిస్తామని, లేకపోతే కనెక్షన్ నిలిపివేస్తామని భయపెట్టి డబ్బులు దోచుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి మోసాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ అబ్బయ్య మాట్లాడుతూ:"ఎల్పీజీ బుకింగ్ పేరుతో వచ్చే మోసాలపై ప్రజలు తప్పకుండా అప్రమత్తంగా ఉండాలి. ఓటీపీ,పిన్,బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా, అధికారిక యాప్‌లు లేదా గ్యాస్ ఏజెన్సీల ద్వారానే సేవలు పొందాలి. ఏదైనా మోసాలు గమనిస్తే వెంటనే 1930, 1967 నంబర్లకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు.ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇలాంటి మోసాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

## ప్రతి ఒక్కరూ నడకతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- బెస్ట్ వాకర్ సన్మాన గ్రహీత బిట్ల సత్యనారాయణ



సంగెం,మార్చి29(ప్రజాజ్యోతి): ప్రతి రోజూ వాకింగ్ చేయడం వల్ల ప్రాణాంతక రోగాలని సైతం జయించవచ్చునని బెస్ట్ వాకర్ సన్మాన గ్రహీత బిట్ల సత్యనారాయణ అన్నారు.ఆదివారం రోజున సంగెం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...నడక వలన బి.పి.షుగర్ వంటి అనేక రోగాలను క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కూడా జయించవచ్చునని ప్రతి రోజూ వాకింగ్ చేయడం వలన ఆరోగ్యంతో పాటు రోజూ వారి కార్యక్రమాల్లో ఉత్సాహంగా ఉంటారని మిగతా వారికంటే అన్ని రంగాల్లో ముందుంటారని అన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,నడకవలన యువత పెడదోవ పట్టకుండా ఆరోగ్యంగా ఉంటారని పిలుపునిచ్చారు.ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారే అత్యంత ధనవంతులని పేర్కొన్నారు..ఈ సందర్భంగా సంగెం వాకర్స్ అసోసియేషన్ని అంతర్జాతీయ వాకర్స్ అసోసియేషన్ కి అనుసంధానం చేస్తు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నట్లుగా నిర్వాహకులు గుండేటి కుమారస్వామి,పులి వీరాస్వామి,కోడూరి సదయ్య ప్రకటించారు..ఈ కార్యక్రమంలో సంగెం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్ల రమేష్,గుండేటి బాబు,ఇప్పకాయల మనోహర్, ఇప్పకాయల విజయ్,ఎలుకుర్తి బుచ్చిరెడ్డి,కందగట్ల వెంకటేశ్వర్లు,ఎడ్ల వినోద్,గోపతి రాజ్ కుమార్,కలకొండ గురుమూర్తి,సింగారపు ఏలియా, జున్న రాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లిలో రూ.6 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం..!

- గ్రామ అభివృద్ధే లక్ష్యం..
- సర్పంచ్ నాంపల్లి విజయ-అశోక్



పర్వతగిరి,మార్చి29(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ నాంపల్లి విజయ–అశోక్ శ్రీకారం చుట్టారు.గ్రామంలోని అంతర్గత రోడ్లను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా సుమారు రూ.6 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి (CC) రోడ్డు పనులను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ..గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.వర్షాకాలంలో బురద రోడ్ల కారణంగా గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు.నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున,ఆలయ చైర్మెన్ కారింగుల రాము,6వ వార్డు మెంబర్ రోడ్డ దిలీప్,8వ వార్డ్ మెంబర్ అల్లాడి సుజాత రమేష్,9వ వార్డు మెంబర్ నాంపల్లి నీలమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని రవికుమార్,బోయిని అనిల్,గ్రామ పెద్దలు,యూత్ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ అడుప నర్సింగరావు



నర్సంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)నర్సంపేట తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను నర్సంపేట ని యోజకవర్గ ఇంచార్జీ అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో ఎన్టీ ఆర్ విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పండ్ల పంపిణీ చేశారు.బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధిని చేయడం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయమే తెలుగుదేశం పార్టీ అని రెండు రూపాయలకే కిలో బియ్యం,50 రూపాయలకే హార్స్ పవర్,కూడు గుడ్డ నినాదంతో, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించింది తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసింది తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాద్ ను తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ, ఇలా ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించింది తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీ విని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని వారు ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొక్కు జంప య్య,అల్లాడి వెంకట నారాయణ, నాయిని కుమార్, చల్ల నరేందర్ రెడ్డి, మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడకండ్ల గ్రామ సభ

కొడకండ్ల, మార్చి 29 (ప్రజాజ్యోతి): కొడకండ్ల మండల కేంద్రంలో సాధారణ గ్రామ సభ ను సోమవారం ఉదయం 10.00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. గ్రామ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ అభివృద్ధి కోసం సలహాలు సూచనలు ఇస్తూ గ్రామ పంచాయతీ పాలక మండలి లో సహకరించాలని కోరారు.

## మన్ కీ బాత్' కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు



నర్సంపేట మార్చి 29 (ప్రజా జ్యోతి) నర్సంపేట పట్టణంలోని సర్వాపురం 179వ బూత్ లో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 29, 2026న ప్రసారం చేసిన 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో, దేశ ప్రజల విజయాలు, సామాజిక మార్పు నవభారత ఆశలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ నెలవారీ రేడియో కార్యక్రమం, యువత, రైతులు, మహిళల స్ఫూర్తిదాయక కథనాలను హైలైట్ చేస్తూ, సమష్టి కృషితో సాధించగల అభివృద్ధిని నొక్కి చెప్పరు.132వ ఎపిసోడ్ యొక్క ముఖ్యాంశాలు సామాజిక స్ఫూర్తి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల విజయ గాథలు, కష్టపడి పైకొచ్చిన వారి కథలనుప్రధాని,పంచుకున్నారు. ప్రజా భాగస్వామ్యం:పౌరుల నుండి సేకరించిన సూచనలు, ప్రశ్నలకు ఆయన ఈ వేదిక ద్వారా సమాధానాలిస్తూ, ప్రజాస్వామ్య బలోపేతంలో వారి పాత్రను అభినందించారు.నిర్మాణాత్మక మార్పు నవభారత నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం, యువత యొక్క ఆవిష్కరణలు, మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జూలూరు మనీష్ గౌడ్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ పొనుగోటి రవీంద్ర చారి, పొదిళ్ల రాంచందర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



కొడకండ్ల, మార్చి 29 (ప్రజాజ్యోతి): గ్రామంలో ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామం లోని ఎస్సి కాలనీలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి దీపాలు, పారిశుధ్య పనులు, తగు నీటి సరఫరా కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. సర్పంచ్ వెంట వార్డ్ సభ్యులు అంధే అరుణ్, కరెంట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయాలి

- కడియం శ్రీహరి కి క్షమాపణలు చెప్పాలి
- మాజీ జెడ్పీటీసి గుడి వంశీధర్ రెడ్డి మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ మండిపడ్డారు



**లింగాల గణపురం, మార్చ్ , 29 (ప్రజాజ్యోతి): –** మండలంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో సమావేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగాల గణపురం మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులుమాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి మాట్లాడుతుండగా భారాస పార్టీ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అసభ్యకరంగా అవమానకరంగా అనుచ్చితంగా వ్యవరించి గన్ తో కాల్చిపడేస్తానంటూ చేయితో సైగలు చేస్తూ బెదిరించడం హేయమైనా చర్య దీన్ని ఖండిస్తున్నాము ఒక దళిత సామాజిక వర్గానికి చెందినటు వంటి ఒక సీనియర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మరియు తెలంగాణ రాష్ట్రంలో అనేక శాఖలలో మంత్రిగా పనిచేసి అవినీతి మరక లేని నాయకుడుగా పేరు తెచ్చుకున్న నీతి నిజాయితీ నిబద్ధత గల ఒక శాసనసభ్యున్ని పట్టుకొని నిండు శాసనసభలో అనుచ్చితంగా వ్యవహరించడం సభా మర్యాదలకు విలువ ఇవ్వని కౌశిక్ రెడ్డి ని భర్త్ రఫ్ చేయాలి ఎన్నికల సమయంలో కుటుంబాన్ని ముందు ఉంచి ఓటు వేయకపోతే చనిపోతా అనీ ఇవాళ నువ్వు శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత ని రౌడీ రాజకీయాలతో పోలీసు అధికారులని బెదిరిస్తూ క్వారీ వ్యాపారులను బెదరిస్తూ చివరకి సొంత పార్టీ వాళ్ళే ప్రెస్ మీట్ పెట్టి మీ నాయకత్వం వద్దు అంటున్నారు అంటే నువ్వు ఎంత సైకోవో అర్థమవుతుంది... బిడ్డ తస్మాత్ జాగ్రత్త వెంటనే మా శాసనసభ్యులు కడియం శ్రీహరి కి, నిండు శాసనసభ కి క్షమాపణ చెప్పాలి లేకుంటే హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తిరగనివ్వరు అనీ హెచ్చరిస్తా ఉన్నాం అన్నారు .

## బదిలీ పై వెళ్తున్న కార్యదర్శిని సన్మానిస్తున్న జిపి సిబ్బంది



**మంగపేట మార్చి 29 ప్రజాజ్యోతి**కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం గ్రామానికి బదిలీపై వెళ్తున్న మంగపేట గ్రామపంచాయతీ కార్యదర్శి బొట సురేష్ దంపతులను గ్రామ పంచాయితీ సిబ్బంది ఆదివారం శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ మంగపేటలో పనిచేసిన అనుభవం మర్చిపోలేని ఇక్కడి ప్రజలు, అధికారులు, విలేకరులు అన్నివేళలా సహకరించాలని వారి సహకారం మరువలేనిదని గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పారిశుధ్యం పనుల విషయంలో సహకరించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి,రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, నర్సింహమూర్తి, ప్రభాకర్, విరాస్వామి, వెంకటేశ్వర్లు, అలివేలు, లక్ష్మి, మహబూబి, పుల్లయ్య, సమ్మయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలి

- జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర



**వెంకటాపురం,మార్చి 29 (ప్రజా జ్యోతి)** :ఆదివాసుల సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు.ఆదివారం వెంకటాపురం మండలం కొమరంభీం కాలనీలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పూనెం సాయి హాజరై మాట్లాడుతూ..ఐదవ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై ఆదివాసులకే పూర్తి హక్కు ఉందని,రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ జీవో వెంటనే అమలు చేసి,అసైన్మెంట్ కు వీలైన ప్రభుత్వ భూములపై అర్హత కలిగిన ఆదివాసులకు ఆ భూమి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 76 సాదా బైనామా లోసుగులను తెలుసుకొని గిరిజనేతరులు ఆదివాసి భూములను విక్రయాలు జోరుగా చేస్తున్నారని ధ్వజమెత్తారు.సాదా బైనామాపై గిరిజనేతరులకు నిబంధనలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.1996 లో ఆదివాసీలకు పట్టాలు కొంతమందికి మాత్రమే అసైన్మెంట్ చేశారని అప్పటినుండి నేటి వరకు అసైన్మెంట్ జీవో తీసుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ లో రెవెన్యూ అధికారులు గిరిజనేతరుల దగ్గర నుండి ముడుపులకు ఆశపడి ప్రభుత్వ భూములు గిరిజనేతరులకు హక్కు పత్రాలు మంజూరు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.సాదా బైనామ జీవో76 తో గిరిజనేతర్లకు భూములపై హక్కు కల్పించొద్దని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ జీఓ వెంటనే విడుదల చేసి,ఆదివాసిలు సాగు చేస్తున్న భూములకు హక్కు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమరంభీమ్ కాలని ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత నిర్మూలన

- సామాజిక, ఆర్థిక అభివృద్ధిప్రభుత్వ లక్ష్యం
- ఆర్డినేటర్ పీరీల కృష్ణబాబు



**ఏటూర్ నాగారం మార్చి 29 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండలంలో 15 పరీక్ష సెంటర్ లలో ఆదివారం 450మంది నిరక్షరాస మహిళలు ఉల్లాస్ పరీక్షలు రాయడం జరిగింది ఎట్టి పరీక్ష కేంద్రాలను కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉల్లాస్ ప్రోగ్రామ్ అనేది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు ప్రవేశపెట్టిన కార్యక్రమం, ఇది ఐదు సంవత్సరాల పాటు అమలు చేయబడుతుంది. 15 సంవత్సరాల పైబడి ఉన్న నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం కల్పించడం, వారిని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం .నిరక్షరాస్యులకు చదవడం, రాయడం నేర్పించడం ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత కల్పించడం స్వయం సహాయక సంఘాల మహిళలకు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సహాయం చేయడం వయోజన విద్యాభ్యాసం కల్పించడం.జిల్లా, మండల, స్కూల్ స్థాయిలో ప్రోగ్రామ్ అమలు ఏజెన్సీ, డీఈఓ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా వ్యవహరిస్తారు స్వచ్ఛంద సేవకుల ద్వారా బోధనప్రయోజనాలు నిరక్షరాస్యత నిర్మూలన సామాజిక, ఆర్థిక అభివృద స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారత. ఉంటుంది ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

- శంకర ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహణ
- ట్రస్ట్ చైర్మన్ నూనావత్ మహేష్ నాయక్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా మల్లంపల్లి మండలకేంద్రంలో ఆదివారం ఎన్ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు ఉచిత కంటి శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, పత్తిపల్లి మాజీ ఎంపిటిసి నూనావత్ మహేష్ నాయక్ వారిని అభినందించారు. మల్లంపల్లి మండల వ్యాప్తంగా ఎన్ఎస్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 98 మంది హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు.అందులో 57 మందికి ఆపరేషన్ అవసరం అని నిర్ధారించి వారిని సంస్థ ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన బస్సులో హైదరాబాద్ శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి అద్దాలు సమకూర్చి,వారుఉండడానికి భోజనం సమకూర్చుతారని తెలిపారు.ఆపరేషన్ అయిపోయిన తరువాత ప్రత్యేక బస్సులో తిరుగు ప్రయాణం కూడా కల్పిస్తున్నామని,ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రజలందరికీ ఇంత మంచి శిబిరాన్ని అందించిన శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ యాజమాన్యానికి ట్రస్ట్ చైర్మన్ మహేష్నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ పట్టా పొందిన అనూషను గ్రామ కార్యదర్శికి సన్మానం







**వెంకటాపూర్ మార్చి 29 (ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాషబోయిన పోశాలు యాదవ్,ఉప సర్పంచ్ పులి నర్సయ్య ఆద్వర్యంలో ఆదివారం ఇటీవల డాక్టర్ పట్టా పొందిన ఆ గ్రామ వాస్తవ్యుడు బైకని రాజయ్య కుమార్తె అనూష ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,అదేవిధంగా గత 3 సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగ సేవలు అందించి ఇటీవల బదిలీపై వెళ్తున్న కందిగొండ రమేష్ ను వారు సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు,వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళానాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు పడకుండా చూడడమే తన ఏకైక లక్ష్యం

- గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మాచారి





**రాయపర్తి మార్చి 29 ప్రజాజ్యోతి** గ్రామంలో ప్రజలకు వేసవిలో నీటి సమస్య ఏర్పడకుండా బాధ్యతలు చేపట్టిన నాటినుండి గ్రామ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ నీటి సమస్య ఉన్న చోట తక్షణమే పరిష్కారం చూపుతు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారి.గ్రామంలో మైనారిటీ మరియు ఎస్ సి కాలనీలలో ప్రజలకు కొన్ని రోజుల నుండి నీటి సమస్య ఎదుర్కోవడం జరుగుతుంది. ప్రధాన నీటి సరఫరా పైపులైను లో మట్టి చేరి నీటి సరఫరా ఆగిపోవడం జరిగినది.ఎయిర్ ప్రెషర్ సహాయంతో పైపులో నిండిపోయిన మట్టిని తీయించి సమస్యను పరిష్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పూర్తిగా సహాయ సహకారాలు అందించడం జరిగింది.వారికి గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారూ.

## శ్రీ బాలాజీ మున్నరు కాపు పరపతి సంఘం ఎన్నిక

- - అధ్యక్షుడిగా పిట్టల మధుసూదన్,ప్రధాన కార్యదర్శిగా పొడల ఓం ప్రకాష్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పిట్టల మధుసూదన్ తో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ములుగు గట్టమ్మ సమీపంలోని బండారి హరి నాథం మామిడితోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ బాలాజి మున్నూరు కాపు పరపతి సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పిట్టల మధు సూదన్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి,సంస్కరణ కోసం, సంఘం అభివృద్ధి కోసం,సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం, సంఘ నిర్మాణం కోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.సంఘ ఉపాధ్యక్షుడిగా అనుముల సురేష్,ప్రధాన కార్యదర్శిగా పొడాల ఓంప్రకాష్, కోశాధికారిగా సముద్రాల రఘు,కార్యవర్గ సభ్యులుగా గుండ్రత్ జయాకర్,రాణా ప్రతాప్,సూర రఘు,గుండ బిక్షపతి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 95 మంది సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన బిఆరెస్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 29** గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన అజంతా యూత్ అసోసియేషన్ తోలి ప్రెసిడెంట్ అయిన అయిన మిట్టపల్లి రమేష్ తల్లి మిట్టపల్లి సరోజన మరణించినారు. వాళ్ళ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట ఇచ్చారు బిఆరెస్ పార్టీ తరుపున 25కేజీ రైస్ అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్త శ్రీనివాస్, దాసరి రాములు బిఆరెస్ పార్టీ 2వ వార్డ్ మెంబర్ బానోత్ మధుకర్, రత్నం రాజు,భీష్మ చారీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరణ





- డీసీసీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ హాజరు.

**వర్ధన్నపేట, మార్చి 29, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట నియోజకవర్గంలో మండల మరియు డివిజన్ అధ్యక్ష పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట మండలంలోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని ఎంపిక చేయడం అవసరమని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలంటే అర్హత, అనుభవం, ప్రజలతో అనుబంధం ఉన్న నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ఎప్పటికీ మర్చిపోమని, సరైన సమయంలో వారికి తగిన అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. పార్టీ పట్ల విశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం కలిగిన వారే భవిష్యత్తులో నాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త ఉత్సాహం వచ్చినట్లు నాయకులు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో మరింత సమన్వయం, క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జాతోటు శ్రీనివాస్, దేవరకొండ అనిల్, మన్నే బాబురావు, వీసం సురేందర్ రెడ్డి, పోరెడ్డి మహేందర్ రెడ్డి, రఘుచందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ ప్రజాప్రతినిధులు, మండల మరియు డివిజన్ నాయకులు, యువత, మహిళా నాయకులు, కార్యకర్తలు, పదవులకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, శాంతియుతంగా సాగింది.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**వర్ధన్నపేట మార్చి 29, ప్రజా జ్యోతి.** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వర్ధన్నపేట మండలం,ఇల్లంద గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ చాడమరియా సురేఖ మాట్లాడుతూ, 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన పార్టీ అని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్ తన పాలనలో పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు అమలు చేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అందులో భాగంగా పేదల కోసం ₹2 కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, మహిళల సాధికారతకు కృషి చేయడం, విద్యా–వైద్య రంగాలకు ప్రోత్సాహం అందించడం వంటి కార్యక్రమాలు ముఖ్యమని వివరించారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో ఎన్టీఆర్ విశేష పాత్ర పోషించారని తెలిపారు. ఎన్టీఆర్ నాయకత్వం వల్లే తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవం పెరిగిందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ నేటికీ ప్రజల కోసం పనిచేస్తోందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మహానేత ఎన్టీఆర్‌ను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బంక సందీప్, ఐలోని మండల అధ్యక్షుడు ఆరూరి కుమారస్వామి, మండల నాయకులు బర్ల ఏలీయా, చాడా కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు రజాక్, యూత్ నాయకుడు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి–కుమారుడు మృతి ఘటనపై నాయకుల పరామర్శ



**వర్ధన్నపేట మార్చి 29, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మేక లింగాలు చిన్న కుమార్తె మేక కళ్యాణి (30) తన మూడేళ్ల కుమారుడు శ్రేయాన్స్‌తో కలిసి ఎస్ఆర్ఎస్పీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే, కళ్యాణి ని స్టేషన్ ఘనపూర్‌కు చెందిన కామిండ్ల హరీష్‌కు సంప్రదాయ పద్ధతిలో వివాహం చేశారు. వారికి శ్రేయాన్స్ అనే కుమారుడు ఉన్నాడు. ఇటీవల కళ్యాణి తన స్వగ్రామమైన కట్రియాలకు వచ్చి, అనూహ్యంగా తన కుమారునితో కలిసి కాలువలో దూకి ప్రాణాలు తీసుకుంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు సత్యం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్‌లు ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన నాయకులు, తల్లి–కుమారుడు ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరిపి, భర్త హరీష్‌తో పాటు అత్తమామలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్రియాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయాల కుమారస్వామి పాల్గొన్నారు.

## కోటగుళ్లలో నేరేడుచర్ల ఎస్ఐ దంపతుల పూజలు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 29** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఎస్ఐ అజ్మీర రవీందర్, పార్వతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి మొదట గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఎస్ఐ దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# గ్రామ అభివృద్ధే మా లక్ష్యం

- కోనాపురంలో రూ. 5 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం.
- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు సర్పంచ్ మైధం రాకేష్.



**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)** మండలంలోని కోనాపురం గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు గ్రామ సర్పంచ్ మైధం రాకేష్ తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సింగరేణి నిధుల నుండి మంజూరైన సుమారు రూ. 5 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు.గ్రామ పరిధిలోని స్మశాన వాటికలో పేరుకు పోయిన రాళ్లు రప్పలను జేసీబీ సహాయంతో తొలగించి చదును చేయించారు. అనంతరం స్మశాన వాటిక చుట్టూ రక్షణ కోసం ఫెన్సింగ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో గ్రామానికి నిధులు మంజూరయ్యాయని రాబోయే రోజుల్లో కోనాపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, ఉప సర్పంచ్ మండల నర్సింహారావు, మాజీ సర్పంచ్ కాసుల తిరుమలేశ్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురం మల్లయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పుల యుగేందర్, గౌటుకులు సంపత్, కల్లెపు రవీందర్, బోనాల యాకయ్య, మండల నాగరాజు, గడ్డం లింగమూర్తి, కొము రయ్య, సుమన్,కేసరి రమేష్, కర్రె రమేష్, వార్డు సభ్యులు పోతరాజు రాజు, ఈర నవీన్, అబ్బోబోయిన రాకేష్,మండల అనిల్, పైసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన నాయకులు



**ఏటూర్ నాగారం మార్చి 29 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో మానవత్వం చాటుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించారు. శంకరాజుపల్లి గ్రామానికి చెందిన అత్కూరి లక్ష్మయ్య ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడగా, ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనతో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఈ పరామర్శ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మయ్యకు ధైర్యం చెబుతూ, మెరుగైన వైద్య చికిత్స అందించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ టి ఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధు బాబు, నాయకులు గంపల శివ, పాగిడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆర్థిక సహాయం



**కొడకండ్ల, మార్చి 29 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తికి బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి ఆసరాగా నిలిచారు. శివరాత్రి వెంకటేష్ అనే వ్యక్తి ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటివద్ద చికిత్స పొందుతున్న క్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నర్సంపేటలోని వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, సేకరించిన రూ.21,600 విరాళాలను వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేసి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ, సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, మిత్రుల సహకారంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కొడకండ్ల గ్రామ పెద్దలు, మిత్రులు, సుదూర ప్రాంతాల నుండి స్పందించి సహాయం అందించిన ప్రతి దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడుదుల అశోక్, దేశగాని సంధ్యా రాణి, రాపోలు వేణు, పాల బిందెల భాగ్యలక్ష్మి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వెంకటాపురం,మార్చి 29 (ప్రజాజ్యోతి) :**తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం 1982 మార్చి 29న దివంగత నటుడు ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని టిడిపి నాయకులు అన్నారు.ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సమాజమే దేవాలయం–ప్రజలే దేవుళ్ళు అనేది పార్టీ ముఖ్య సిద్ధాంతమని తెలిపారు.పార్టీ స్థాపించిన కొద్ది నెలల్లోనే దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పార్టీ అని అన్నారు.సామాన్యులను చట్టసభలకు పంపిన ఘనత పార్టీదని పేర్కొన్నారు.ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,కిలో రెండు రూపాయల బియ్యం,జనతా వస్త్రాలు,ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు అలాంటి పథకాల వల్ల ఎందరో పేద ప్రజలు లబ్ధి పొందాలని అన్నారు.ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి ఈనాటి వరకు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని,తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరి లక్ష్మణరావు,ఉపాధ్యక్షులు గారాపు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు ఆలోకం సంజీవరావు, జిల్లా నాయకులు ఆత్మకూరి పట్టాభి రామారావు,నాయకులు పోలిన నాగేశ్వరరావు,పోలిన నవీన్ కుమార్,గుద్దేటి సర్వేశ్వరరావు,కోడూరి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు

- నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగా రామకృష్ణ



**లింగాల గణపురం, మార్చ్, 29 (ప్రజాజ్యోతి)**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేసిన నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆదివారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి పట్ల అనుచిత వ్యాఖ్యలతో అవమానకరంగా వేలుతో చూపిస్తూ కాల్చిపడేస్తానని సైగలు చేస్తూ వ్యవహరించిన తీరుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తు స్థానిక ఎస్సై బండి శ్రావణ్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యుడి పట్ల వ్యవహరించిన తీరు యావత్ తెలంగాణ దళిత సమాజాన్ని అగౌరవపరిచినట్టు అని తెలిపారు కావున దళిత సంఘాల పక్షాన వెంటనే కౌశిక్ రెడ్డి పట్ల చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కూమర్ గౌడ్, SC సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, టిఎస్పిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, కొత్తకొండ గంగాధర్, మాటూరి రాజు గౌడ్ యేనగందుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా జెండా ఆవిష్కరణ



**మంగపేట మార్చి 29 ప్రజాజ్యోతి** మంగపేట మండల కేంద్రంలోని గంపోని గూడెం క్రాస్ రోడ్ నందు తెదేపా పార్టీ కార్యాలయం సంబంధించిన స్థలం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను మండల తెదేపా శ్రేణులు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షులు భవనం శ్రీనివాస్ రెడ్డి, పార్టీకి సంబంధించిన నాయకులు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తోపనగడ్డ తండాలో ఉత్సాహంగా వనభోజనాలు



**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని తోపనగడ్డ తండాలో ఆదివారం వనభోజన కార్యక్రమం జరిగింది. తండావాసులంతా కలిసికట్టుగా వెళ్లి ప్రకృతి ఒడిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చని చెట్ల నీడన సామూహిక భోజనాలు చేస్తూ ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ..వనభోజనాల వల్ల ప్రజల మధ్య ఐకమత్యం పెరుగుతుందని సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ వన భోజనాల విందులో మాజీ సర్పంచ్ ఈర్య,మాజీ వార్డు మెంబర్లు బాలు, శారద,గుగులోత్ జయరాం, భానోత్ సాగర్,రమేష్, ప్రసాద్, పర్సు, రాములు, వీర స్వామి,హట్టి, బంగరు, హరి చంద్, ఆకు బాయ్,చిట్టి, గమ్మక, ఉమ, దేవులి, సునిత మరియు తండా వాసులందరూ పాల్గొని ఈ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిషన్ భగీరథ పైపులైన్ దెబ్బతినడంతో తాగునీటి సమస్యలు

- **విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**





**ఏటూర్‌నాగారం మార్చి 29 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలో ఆయా వార్డు లలో మిషన్ భగీరథ పైపులైన్ దెబ్బతినడంతో పలు వార్డులకు తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో రోడ్డుకు ఇరు వైపుల మిషన్ భగీరథ ద్వారా గోదావరి త్రాగునీటి సరఫరా అందించే పైపులైన్ ఏర్పాటు చేసినప్పటికీ, ఇటీవల విద్యుత్ స్తంభాల ఏర్పాటు సమయంలో పైపులు పగిలిపోవడం సమస్యకు దారి తీసింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మరియు ప్రజా ప్రతినిధుల హడావుడి పనుల వల్ల అవసరం లేని చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కొంతమంది వ్యక్తులు తమ భవంతుల నిర్మాణాలకు అడ్డుగా వస్తున్నాయని చెప్పి విద్యుత్ లైన్ల మార్పులు చేయించుకోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాల కోసం యంత్రాలతో గోతులు తీయడం వల్ల మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరు వృథా అవుతోందని, గత వారం రోజులుగా పలు వార్డుల్లో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

దీంతో ప్రజలు ప్రైవేటుగా నీళ్లు కొనుగోలు చేసి తాగునీరు మరియు ఇతర అవసరాలకు ఉపయోగించుకోవాల్సి వస్తోందని, అదనపు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అదేవిధంగా, అవసరం లేని చోట చర్చిలకు, ప్రైవేట్ పాఠశాలలకు, ఆదివాసీల పేరుతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల మధ్య నుంచి ఓ ప్రైవేట్ పాఠశాలకు 11కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించడం పట్ల కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో మాత్రమే సర్వే నిర్వహించి, స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## దబీర్ పేటలో ఉల్లాస్ నవభారత్ పరీక్షలు



**ఖానాపురం /మార్చి 29(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం దబీర్ పేట గ్రామంలో మహిళా సంఘం సభ్యులకు ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం కింద మూల్యాంకన పరీక్ష నిర్వహించారు. చదువురాని మహిళలకు అక్షరాస్యత కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మహిళలు ఉత్సాహంగా పరీక్షలో పాల్గొని తాము నేర్చుకున్న నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దినసరి సురేష్ మాట్లాడుతూ.. అక్షరాస్యత పెంపొందించడం వల్ల మహిళలకు ఆత్మవిశ్వాసం పెడుతుందన్నారు. తమకున్న విజ్ఞానం పెంపొందించుకొని అన్ని రంగాల్లో రాణించేందుకు సాహసంగా అడుగు వేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సిఎ అన్నమనేని విజయ మహిళలను అక్షరాస్యతపై ప్రోత్సహించారు.

## ఎస్ఆర్ఎస్పీ కాలువలో దూకి తల్లి–బిడ్డ ఆత్మహత్య.

- **మృతదేహాలు లభ్యం.**



**వర్ధన్నపేట మార్చి 29, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కామిండ్ల కళ్యాణి (30), ఆమె మూడేళ్ల కుమారుడు శ్రేష్యాన్ష్ మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్ఆర్ఎస్పీ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యలలో భాగంగా కుమ్మరి గూడెం శివారులో తల్లి–బిడ్డ మృతదేహాలను గుర్తించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చెన్నారావుపేట పీఏసీఎస్ 68వ సర్వసభ్య సమావేశం

- **31 వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సభ సమావేశం.**

**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) 68వ సర్వసభ్య సమావేశం ఈ నెల 31న నిర్వహించనున్నట్లు సంఘం సీఈఓ చిట్టె రవి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11:00 గంటలకు సంఘ కార్యాలయ ఆవరణలో పీఐసీ అధ్యక్షులు వి.విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో గత సమావేశ తీర్మానాల ఆమోదంతో పాటు ప్రధానంగా ఈ క్రింది అంశాలపై చర్చించనున్నారు. 01-04-2024 నుండి 31-03-2025 వరకు జరిగిన ఆదాయ వ్యయాలు ఆస్తిపాస్తుల పట్టికలు మరియు 2024-25 వార్షిక ఆడిట్ నివేదికల పరిశీలన, ఆమోదం. 01-04-2025 నుండి 28-02-2026 వరకు జరిగిన ఆడిట్ కాని జమా ఖర్చుల పరిశీలన 2026-2027 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ పై చర్చించి ఆమోదించనున్నారు. ప్రభుత్వ వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.సంఘం సభ్యులు మరియు రైతులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఈఓ చిట్టె రవి కోరారు.

## గొప్ప వీరయ్య పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- **ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర డిమాండ్.**



**మంగపేట మార్చి 29 ప్రజాజ్యోతి:** ఆదివాసీ నాయకుడు గొప్ప వీరయ్య పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతమైన మంగపేట మండలంలో ఆదివాసీ హక్కుల కోసం, ఏజెన్సీ చట్టాల అమలుకై నిరంతరం కృషి చేస్తున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య పై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు తమ వ్యక్తి గత లబ్ధికోసం అసత్యపు ఆరోపణలు చేయడం సరైంది కాదని, ఆదివాసీ చట్టాలను కాపాడాల్సిన ఆదివాసీ నాయకులు కొందరు వలస గిరినేతరులకు వత్తాసు పలుకుతున్నారని, కుమ్రం భీమ్, బిర్సా ముండా, సమ్మక్క సారక్క ల లాంటి ఆదివాసీ అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులు, చట్టాలను తమ స్వార్థం కోసం తుంగలో తొక్కాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రం, దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల పేరుతో గిరిజన చట్టాలకు అడ్డుపడటం షోచనీయ మని మంగపేట మండలంలో ప్రభుత్వ స్థలాలు ఎవరి అక్రమణలో ఉన్నాయో సర్వే చేయించి, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని 1/70 పేసా చట్టం అమలులో ఉండగా గిరిజన, గిరిజనేతరుల మధ్య భూములకు సంబందించిన లావాదేవీలు అనుమతి లేదని చట్టం అమలు చేయమంటే గొప్ప వీరయ్యను నిందిస్తే ఎలా అని, ఆదివాసీ చట్టాల అమలు కోసం పోరాడే ఏ ఆదివాసీ నాయకుని జోలికొచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యులు



**తరిగొప్పుల మర్చి 29 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల గ్రామానికి చెందిన స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యుడి చెన్నూరి విజయ్ తండ్రి చెన్నూరి పోషయ్య అనారోగ్యంతో మృతి చెందిన వార్త తెలిసి, స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఇలాంటి కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం మన అందరి బాధ్యత అని, ఫౌండేషన్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు. విజయ్ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, “ఇంటి పెద్దను కోల్పోవడం నిజంగా తీరని లోటు... ఈ బాధ మాటల్లో చెప్పలేం. కానీ ధైర్యంగా ఉండాలి, ఆయన ఆశీస్సులు ఎప్పుడూ మీతోనే ఉంటాయి. ఈ కష్టసమయంలో మీరు ఒంటరిగా లేరు, మేమంతా మీకు అండగా ఉంటాం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భూక్యా శ్రీను, అంకం రాజు, రామకృష్ణ, మంచినీళ్ల రాజకుమార్, కనుకరాజు, లవ్, చాయ్ శ్రీను, బాలు పాల్గొన్నారు.